



నిజామాబాద్‌లో కౌంటింగ్ నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బంది

నిజామాబాద్‌లో పోస్టల్ బ్యాలెట్స్ లెక్కిస్తున్న సిబ్బంది

# కౌంటింగ్ ప్రశాంతం



కామారెడ్డిలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



సిబ్బందికి సూచనలిస్తున్న కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్



పోస్టల్ బ్యాలెట్స్ తీసుకొస్తున్న సిబ్బంది

- కట్టుదిట్టమైన బందోబస్తు
- రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడి
- విజేతలకు ధ్రువీకరణపత్రాలు అందజేసిన ఆర్వోలు
- సంబురాలు నిర్వహించిన నాయకులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బాన్సువాడ, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఏఎంసీ గోడౌన్‌లో జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను లెక్కించారు. కౌంటింగ్ సందర్భంగా కేంద్రాల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 5 గంటల నుంచి మొదలైన ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విజేతలైన వారికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్



కామారెడ్డిలో కౌంటింగ్ వివరాలు రాసుకుంటున్న ఆయా పార్టీల ఏజెంట్లు



నిజామాబాద్‌లో ఈవీఎంలను కౌంటింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న సిబ్బంది



కామారెడ్డి : ఈవీఎంలలో నమోదైన ఓటింగ్ వివరాలను ఏజెంట్లకు చూపుతున్న కౌంటింగ్ సిబ్బంది



నిజామాబాద్ : ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తున్న ఎన్నికల సిబ్బంది



పోచారం శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సోదరుడు శంభురెడ్డి, కుమారులు భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి



బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మానాల గ్రామంలో విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# విజేతల సంబురాలు



భర్తకు స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న పోచారం శ్రీనివాసరెడ్డి సతీమణి పుష్పమ్మ



పోచారం శ్రీనివాసరెడ్డి గెలుపుతో బాన్సువాడలో డ్యాన్స్ చేస్తున్న మహిళలు



బాల్కొండ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి గెలుపుతో విజయ చిహ్నం చూపుతున్న సతీమణి నీరజారెడ్డి, నాయకులు



బాల్కొండలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సంబురాలు



నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



బాన్సువాడ మండలం బోర్లం క్యాంపులో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు